# ఉన్నతుడు




దేవీకిషన్

పది సంవత్సరాలనుండి ఉద్యోగ రథాన్ని హైస్కూలులో తెలుగు మాస్టర్‌గా ఈడుస్తున్న నా వయసు ముప్పై మూడు నిండి ముప్పై నాలుగులో అడుగిడింది. ఈ ముప్పై నాలుగేళ్ళలో ఊహ తెలియని నాలుగు సంవత్సరాలు ,మినహాయించగా మిగిలిన ముప్ఫై సంవత్సరాల కాలంలో ఎందరో తారసిల్లారు చదువు ఉద్యోగంవున్న. అందరికివలెనే నాకూను క్లాస్‌మేట్స్‌గా, వీధిమేట్స్‌గా, రూమ్‌మేట్సుగా, ఊరిమేట్సుగా, పెరిచయస్తులుగా, ఫ్రెండ్స్‌గా, క్లోజ్‌ఫ్రెండ్స్‌గా, కోవర్కర్స్‌గా, కజిన్స్‌గా, బంధువులుగా, ఆత్మబంధువులుగా ఇంకా వగైరా వగయిరాగా. వారంతా ఇప్పటికీ నా స్మృతుల పుటలలో భద్రంగానే వున్నారంటానికి నిదర్శనం తీరిక వేళల్లో గతాన్ని నెమరు వేసుకునే సమయంలో ఒక్కొక్కరే భద్రంగా చెక్కు చెదరని తమ రూపు రేఖలతో హావభావాలతో ప్రత్యక్షం కావడమే—

చదువుకునే రోజుల్లో, ఉరకలువేసే పొంగు వయసులో ఒకటి రెండు ప్రేమ కథలు కాలేజి మాగజైన్స్‌లో రాశాను నా వూహా సుందరీ మణులను నాయికలుగా చేసి విషాదాంతాలుగా ముగిస్తూ— లెక్చరర్స్‌చే మెప్పు కూడ పొందాను "బాగా రాశావు వృద్ధిలోకి వస్తావు నీవు" అని.

తర్వాత క్లాసొచ్చిన మాస్టర్ డిగ్రీకి ఈడయిన ఉద్యోగం దొరక్క మానసికంగా దెబ్బతిని, అమ్మ తృప్తికోసం పెళ్ళాడి, పెళ్లాంగా వచ్చిన ఆడమనిషి నా మనస్తత్వానికి పూర్తిగా విరుద్ధం అని తెలిసి మరింత చికాకుపడి, అయిష్టమైన అసంతృప్తురాలయిన యిల్లాలితో సుఖాలనుభవించినందుకు శిక్షగా ముగ్గురు ఆడపిల్లలను కని బేజారెత్తిపోయి, టి.టి.ఎ.లు యివ్వని పరిషత్‌వారిచే మంత్రించి వదలబడిన ట్రాన్స్‌ఫర్ నన్నని ఉలిపిరి కాగితం అపారవేగంతో తుఫాన్‌లా వచ్చి సంవత్సరానికో ఊరు విసిరి వేస్తూంటే, అది నిర్దాక్షిణ్యంగా విసిరిన చోటల్లా నడ్డి విరుగ చతికిలబడుతూ, అంతరంగంలో చచ్చి, పైకి శవపు నవ్వు నవ్వుతూ, బ్రతుకు బండి లాగుతూ, రోజు రోజుకూ నిస్త్రాణ చెందుతూన్న నాకు కథలు రాయాలనే వుత్సాహం, వ్రాయటానికి తగిన మృదు హృదయం లేకుండా పోయి పది సంవత్సరాలు కావస్తున్నా "వ్రాయాలి, వ్రాయాలి" అన్న వ్యసన బుద్ధి మాత్రం ఇంకా పూర్తిగా అంతరించిపోలేదు.

ఈ మధ్య కన్పించిన, రచనా వ్యవసాయంలో వున్న ప్రతి మిత్రుడూ నేను కన్పించగానే వేసే మొదటి ప్రశ్న— "ఏమయినా రాస్తున్నావా?" అని.

"రాయడం లేదు" అన్న జవాబు విని, నిరుత్సాహపడిపోతూ, please you write something నీలో ఆ శక్తి వుంది, దాన్ని అంతరించిపోనీయకు. నెల తిరక్కుండా నీ కృతి ఒకటి మా కంట పడనిదే మాకు తృప్తి వుండదు" ఇలాంటివే కొన్ని మాటల్తో గాలి కొట్టడం, నేను పొంగిపోయి "అవును నేను కూడ రచనలు చేయాలి" అని నాలో నేను తల పోయడం, వెంటనే కథకు మంచి ప్లాట్ ఏది? అనే ప్రశ్నకు తటుక్కున మెరిసే జవాబు "పోచాలు" మాస్టారు.

ఎన్నిసార్లు "కథకు మంచి ప్లాట్ కోసం" గత సంఘటనలనూ సన్నిహితంగా వచ్చిన వ్యక్తులను గురించి ఆలోచనల్లో మునిగినా, వాళ్ళందర్నీ తోసుకుని ముందుకు వచ్చి పళ్ళు బిగబట్టి వికారంగా నవ్వుతూ, ఎడమచేత కుడి మీసాన్ని మెలివేస్తూ ప్రత్యక్షమయ్యేవాడు పోచాలు మాస్టారు—నవ్వొక్కటే వికారం గాని, అందగాడే అని చెప్పొచ్చు. మాట కొంచెం ముతక, పరుషం—స్టాఫ్ ఎవరూ అతణ్ని లైక్ చెయ్యరు అతడు స్టాఫ్‌ను లైక్ చెయ్యడు—హెడ్‌మాస్టర్ దృష్టిలో పోచాలు, పోచాలు దృష్టిలో హెడ్మాస్టర్ పరస్పరం తృణఖండసములు. ఊరి వారికిక్కడ పోచాలు మాస్టారిపై దురభిప్రాయం కావల్సినంతవుంది- అధ్యాపక్ లోకానికే మచ్చలాంటివాడని పై వారందరి ఉమ్మడి అభిప్రాయం.

ఇంతమంది విజ్ఞుల దృష్టిలో చెడ్డవాడయిన పోచాలు మేస్టారు నా దృష్టిలో చెడ్డవాడు కాక

పోవడం, పైగా తన విలక్షణాత్వాన్ని ప్రదర్శిస్తూన్న విశిష్ట వ్యక్తి అని నేను గట్టిగా నమ్మడం, అందుకనే కథ కోసం స్మృతుల పుటలను తిరగేసినపుడల్లా మొట్ట మొదటివాడుగా విల్చే వాడు.


*   *   *

నా పదేళ్ళ సర్వీసులో ఎనిమిదవ స్టేషన్ అయిన "లింగాల" హైస్కూలులో పోచాలు మేష్టారు నాకు కొలీగ్ నాలుగు నెలలపాటు రూమ్మేటుగా ఉన్నానతన్తో. ఆ స్కూల్లో జాయిన్ అయిన వెంటనే నాకు సరయిన ఇల్లు దొరకనందున వివాహిత బ్రహ్మచారిగా అతని గదిలో వుండిపోయాను. సాధారణంగా అతను తన గదికి ఎవ్వరినీ రమ్మనడు, వుండమనడట. కాని నన్ను రమ్మన్నాడు. ఆశ్రయమిచ్చాడు. ఆ కృతజ్ఞత నాలో ఎప్పుడూ వుంటుంది. నాల్గు నెలలు అతని గదిలో ఉన్నందుకు "తాటి కింద కూర్చుని పాలు త్రాగినవాని చందమే" అయింది నా పని. అందులకూడ నేను విచారించ లేదు.

పోచాలు మాస్టారు వివరాలు: సెకండరీ గ్రేడ్ టీచర్, అవివాహితుడు, అందగాళ్ళలో లెక్కే. ఎపుడూ తెల్ల గ్లాస్కో పంచె, అర చేతుల తెల్ల టెరీకాటన్ చొక్కాలో ఎడమ చేత కుడి మీసాన్ని మెలిపెడుతూ కన్పిస్తాడు. స్వంత ఊరెక్కడో అక్కడికి ముప్పైమైళ్ళ దూరాన వున్న చిన్న పల్లెటూరు. అక్కడ అమ్మ, నాన్న ఉన్నారట. వాళ్ళ దగ్గరే ఇద్దరు తమ్ముళ్ళు కూడ వున్నారట. వాళ్ళింకా వయసెరిగినవారు కారట. సెంటు భూమి లేకున్నా వాళ్ళమ్మా నాన్నగార్లక్కడే వుంటానికి కారణం వాళ్ళకు తమ జన్మస్థలంపై వున్న మమకారమేనట— నెలకోసారి జీతాలందిన రోజున వాళ్ళ ఊరు వెళ్ళి వస్తూంటాడు. అందరితో సొంతూళ్ళో తనకు వ్యవసాయం ఆస్తి పాస్తులున్నాయని చెప్తాడు. నాతో మాత్రం ఏమీ లేదని చెప్పాడు.

గ్లాస్కో పంచెలు రెండు, జేబుల్లేని, అర చేతుల తెల్లని టెరీకాటన్ చొక్కాలు రెండు, తెల్ల కట్ డ్రాయర్స్ రెండు, తెల్ల గుడ్డతో


5 సంవత్సరాలు గ్యారంటీ గల మెరీ సూపర్ స్పెషల్ బంగారు కవరింగ్ నగలను 15 సంవత్సరాల పరిశోధన ఫలితంగా – భారత దేశంలో ప్రథమంగా తయారు చేస్తూ, దేశమంతటా విరివిగా వి. పి. పి. ద్వారా పంపే సంస్థ. ఉచితంగా కేటలాగ్ పొంది అన్ని వివరాలు చూడగలరు. ఇందులోని సంఖ్యలు సూచిస్తూ, ఉత్తరం రాస్తే, వి. పి. పి.ద్వారా వస్తువులు పంపబడతాయి. (వి. పి. పి. చార్జీలు అదనం)




MERI GOLD COVERING WORKS. (Estd: 1963)
P.O. BOX 1405, 14, RANGANATHAN STREET
T. NAGAR MADRAS-600 017 INDIA


లోపలి జేబులు పెట్టి కుట్టించిన చేతుల్లేని బనియన్లు రెండు, రెండు తెల్ల తుండ్లు, రెండు దుప్పట్లు, ఒక దిండు, పరచుకోడానికి ఓ ఈత చాప (అదే చైరూ, సోఫా అన్నీ పడుకోవడానికి ఓ నులక మంచం వుందిగాని, ఇంటి ఓనర్ చంద్రమ్మది అది.) సంవత్సరం వరకు పంచెధవళిమను చెక్కు చెదరనీక పోవడం, పారం వరకు చొక్కాను నలగనీయక పోవడం అతని ప్రత్యేకత. అతడు వాడే ప్రతి వస్తువు విషయంలో అతి జాగ్రత్త వహించడం పొదుపు వుపన్యాసాలకు మార్గదర్శకం వంటిది—కాలికి బ్లూ స్ట్రాపులున్న స్లిప్పర్స్ తెల్లని బాటంతో ఎల్లవేళలా తళతళ మెరుస్తూ ముద్దొస్తుంటాయి. వంటకు మూడు సత్తు గిన్నెలు, వాటిపైకి మూడు సత్తుప్లేట్లు, ఓ వత్తుల స్టవ్, తింటానికి సత్తు కంచం, త్రాగడానికి స్టీలుగ్లాసు, ఇత్తడి చెంబు, మంచినీటికో మట్టికుండ, స్నానానికి ఒక బకెట్, బి.సి.నాటి ట్రంకుపెట్టె ఒకటి, దానిలో బియ్యం, ఉప్పు, పప్పులు వగయిరా మూట గట్టిన అయిదారు పాతగుడ్డ సంచులు భద్రపరుచబడతాయి. తనకున్న అన్ని రకముల వస్త్రసంపత్తి గదిలో అడ్డంగా కట్టబడిన వెదురుగడ దండెంపై వ్రేలాడుతుంటుంది—ఆ గదికి వున్న ఒకే ఒక గోడ గూటిలో ఎరుపు రంగు ప్లాస్టిక్ కేసులో లైఫ్‌బాయ్‌సబ్బు, బ్లూరంగు ప్లాస్టిక్ కేసులో డెట్ సోపు, "ఇంద్ర నీలం, అరుణవజ్రం"లా భద్రంగా నిక్షిప్తములై వుంటాయి. సోపు కేసులు అపుడే షాపునుండి వచ్చిన వాటికి మల్లే మిలమిల్లాడుతుంటాయి. వాటి ప్రక్కనే కొబ్బరి నూనె సీసా ఒకటి గాజుది తెల్లది—గూటి పైభాగంలో చిన్న ఇనుప మేకుకు తగిలించబడిన అరచేతి వెలుపు చిన్న అద్దం—దువ్వుకున్న ప్రతి సమయం అద్దాన్ని మేకు నుండి తొలగించి, దుమ్ము దులిపి, ఘువ్వుకొని మళ్ళీ మేకుకు తగిలిస్తూంటాడు. నాలుగంగుళాల నిడివి చిన్న దువ్వెన అద్దం వున్నచోట వుండదు. అదెప్పుడూ ఒంటిమీదుండే బనీను లోపలి జేబులో దూరి దాక్కుంటుంది—పోచాలు మాస్టారి పంచెకట్టుకూడ విలక్షణమే. చెంగులు కుడివయిపు చూచేలా కడ్తాడు-ఆ చెంగు చివరలెప్పుడూ కుడి చేతిలో వుంటాయి. బర్కిలీ సిగరెట్ పెట్టె అగ్గిపెట్టెలతోపాటు—ఎడమ చేతివ్రేళ్ళు కుడి మీసాన్ని సవరిస్తూంటాయి—అతని చేతిలోని బర్కిలీ సిగరెట్ పెట్టెను మనం ఎప్పుడు చెక్‌చేసుకున్నా సరే: ఛాలెంజి, దాంట్లో మూడు లేక అంతకు తక్కువే వుంటాయి సిగరెట్లు—అతను రోజు మూడు బర్కిలీ సిగరెట్లు, ఆరు మంగుళూరు బీడీలు కొంటాడు. బీడీలు గదిలో వున్నప్పుడు మాత్రమే కాలుస్తాడు. రెండు సిగరెట్లు తనకున్న రెండు లిజర్స్‌లో కాలుస్తాడు. ఒక సిగరెట్ సాయంత్రం స్కూలు వదిలిన తర్వాత అయ్యరు హోటల్లో సింగల్ టీ తాగి, తీరిగ్గా సెంటర్లో నుంచొని వచ్చే పోయేవారిని పలకరిస్తూ, దిలాసంగా కాలుస్తుంటాడు. అలా తన బర్కిలీ ధూమపాన స్టేటస్‌ను ప్రదర్శిస్తాడు. బర్కిలీ పెట్టె సహధర్మచారిణియైన 'అగ్నిపేటిక' అదొక మ్యాజిక్ పెట్టె. ఎప్పుడు చూచినా అందులో పదికి ఒకటి రెండు అటుయిటుగానే వుంటాయి పుల్లలు. అతణ్ని ఎవరయినా అగ్గిపెట్టె అడిగినా, ఆ అడిగినతను దానిలోని పుల్లల సంఖ్యను చూచి వీలయినంత వరకు అతి జాగ్రత్తగా ఒక్క పుల్లతోనే సిగరెట్ వెలిగించుకోడానికి శతవిధాల ప్రయత్నిస్తాడు గోడ చాటుకు వెళ్ళి, తల వంచి వెలిగిన పుల్ల గాలికి ఆరిపోకుండా ఎల్.ఐ.సి. వారి జ్యోతిలా, సిగరెట్ అంటుకొనేవరకు ఫీట్స్ చేస్తాడు. ఖర్మకాలి ఆరిపోయిందో రెండోది వెలిగించడానికి బిడియపడుతూ మాస్టారివంక చూస్తాడు. మాస్టారు పళ్ళు బిగబట్టి నవ్వుతూ "ఇంకోటిగూడ గీకు" అని అనుమతిస్తూనే "అయినా సిగరెట్ ఎల్గించుకో రాకపోతే సిగరెట్లెందుకు తాగాలె" అని చల్లగా చీవాట్లేసి అగ్గిపెట్టె మరొకసారి అడక్కుండా చేస్తాడు. ఒకసారి సందర్భం చూచి అన్నాను "మాస్టారూ అగ్గిపుల్ల దగ్గర అంత కొపీనం చూపుతున్నట్లు కన్పించడం మంచిది కాదేమో" అని.

పోచాలు మాస్టారు నవ్వాడు. "రెగులర్‌గ సిగరెట్లు బీడీలు తాగే అలవాటుంది అగ్గిపెట్టె

కొనుక్కొనుటకు కొపీనం చూపె గాడ్దికొడుకు లంటె నాకు మంట-గందుకె గట్ల ఇన్సల్ట్ చేస్త" అన్నాడు.

రోజూ ఆ వూరి జనాన్నంతటికీ టీ, కారా, పాన్ సిగరెట్ వగయిరా సప్లయి చేస్తున్న ఏకైక హోటల్ కమ్ పాన్‌షాపు ప్రొప్రయిటర్ అయిన "అయ్యర్"ను పద్దులు రాసే విషయంలో నెలవారి డబ్బు లిచ్చేప్పుడు పద్దులన్నింటినీ టోటల్ చేసే విషయంలో కొట్టివేతలు, తుడుపులు, చేర్పులు మార్పులతో ఏ కాస్త అవకాశం చిక్కినా మోసం చేసి లెక్క తగ్గించి యివ్వడానికి ప్రయత్నిస్తాడు. అయ్యరు కూడ ఇతనిపై అనుమానం వున్నా అది బయటపెట్టి, పద్దుల పుస్తకం ఏ చేతి కివ్వను రాయడానికి అని ఖచ్చితంగా చెప్పడానికి జంకుతాడు. ఒకసారి తగాదా పెట్టుకున్నందుకుగాను కసితో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు లేనిపోనివి చెప్పి, రప్పించి, పట్టించి పందరూపాయలు చిలుం వదిలించాట్ట.

"గీ అయ్యరు-ఇంకో పోటీ హోటల్లేదని గాడ్దికొడుకు మనల్నందర్ని ఎర్రిగాడ్డులనుకుని రోజూ 'నీల్లచా' పోస్తడు. అది 'చా' అంటరః కాదు సారూ కాదు. అది స్లో పాయిజన్, అవునంటరః కాదంటరః అహా మీరే చెప్పండి. గందుకే నేను ఈ లమ్డికొడుకును సందు దొరికితె చాలు, మోసం చేస్త. నామీద అనుమానంతో చస్తున్నడు ముండకొడుకు" అహహ అంటూ నవ్వాడొకసారి.

"ఛ, తప్పుకాదా అది" అన్నాను.

"తప్పా? అంటూ మళ్ళీ నవ్వి, ఇసొంటి గాడ్దులదగ్గర న్యాయం ధర్మం అనుకుంట నీతి మార్గం పోయినోడు తప్పు చేసినట్లు. కాని నేను చేసేది తప్పు కాదు. ఎట్లంటరేమో. చెబుత. ఈడిచ్చే నీల్ల చాకు లెక్కకొద్ది తప్పకుండ వయిసలిస్తే ఆనికి న్యాయంగ రావల్సిన లాభానికి నాలుగు రెట్లెక్కువిచ్చినోళ్ళం అయితం. బండకు బండ పావులబిల్ల మనమిస్తె కనీసం పది పయిసల ఖరీదు చేసె 'చా' అన్న పోస్తన్నడః మీరే ఆలోచించండ్రి. ఈడు డబ్బు దయ్యం పట్టిన దొంగ నా కొడుకు. న్యాయానికిపోయి లెక్కకొద్ది ఈనికి మనం పయిసలిస్తే పదేండ్లు పోయేసరికి పదిరవై వెయ్యిలు కమాయించి, ఆ పయిన ఏడాది తిరగకుండనే లక్షాధికారై అప్పుడు ఇగ చూసుకోండ్రి రక్తాన్నే తాగుతాడు."

కాని అతను చేస్తున్న తప్పు పనిని సమర్థించుకోవడానికి చేస్తున్న వితండ వాదమది అని నాకు తెలుసు. ఎక్కడో పరప్రాంతమయిన 'కేరళ' నుండి బ్రతుకుతెరువు కోసం వచ్చిన అయ్యరును మోసం చేయటం నాకిష్టంలేదు. అయ్యరు యొక్క అసహాయతపై మంచితనంపై జాలి, పోచాలు మాస్టారు దౌష్ట్యంపై ద్వేషం, మా స్కూలు స్టాఫ్‌కు పీకలబంటి వున్నట్లు పోచాలుగారి పరోక్షంలో వారి మాటల వల్ల ఎప్పుడూ వ్యక్తమవుతూనే వుంటుంది. నేను కూడ వాళ్ళ అభిప్రాయంతోనే ఏకీభవిస్తుండే వాణ్ని. కాని "నీవు చేస్తుంది అక్షరాలా తప్పు నీ కిది న్యాయం గాదు" అని పోచాలు మాస్టారితో గట్టిగా వాదించి చెప్పాలని ఎన్నోసార్లు యత్నించి కూడ, అతని కళ్ళల్లోకి చూస్తూ చెప్పలేకపోయిన నా బలహీనత నా కిప్పటికీ అర్థం గానిది.

అయ్యరును అంతగా ద్వేషిస్తూ వంచిస్తూన్న పోచాలుగారి ఔన్నత్యం 'అయ్యరు' చనిపోయినపుడు నాకు బాగా తెలిసి వచ్చింది.

నా అన్నవాళ్ళెవరూ లేని ఆ కుగ్రామంలో గుండె జబ్బుతో అయ్యరు చనిపోతే శవ దహనం, దహన సంస్కారం సమస్య అయి కూర్చుంది ఆయన భార్యకు. ఊరివాడొక్కడు కూడ సహకరించలేకపోయాడు.

స్కూల్లో వున్న పోచాలు మాస్టారుకు విషయం తెలియగానే వెంటనే పర్మిషన్ పడేసి స్టాఫ్ రూమ్‌లో పేపరు తిరగేస్తున్న నావద్దకొచ్చి, "సారూ! మన హోటల్ అయ్యరు పోయిండట పాపం! అయన భార్య ఒక్కతి దిక్కుతోచక, సహాయంలేక ఏడ్చుకుంటూ కూర్చున్నదట పాపం! నేనక్కడికే పోతున్న. మీరు కూడా రావాలె" అన్నాడు. అది ఆదేశం అనుకోవచ్చు లేక అభ్యర్థన అనుకోవచ్చు-అతను మాటాడే తీరు, కంఠస్వరంలోని








హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...
అమిత తెల్లగా కనువిందుగా.

హై పవర్ సర్ఫ్‌లోని హెచ్చు డిటర్జంట్ శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా, తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో ఆశ్చర్యం ఏముంది గనక?




ఎక్కువ మంది తల్లులు మరే
ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన
లింటాస్-SU. 220-1810 TL

మ్యాజిక్ అది.

"సరే! పదండి" అని హెడ్మాస్టారి వద్ద పర్మిషన్ తీసుకుని పోచాలుగారిని వెంబడిస్తూన్న నా వంక హెడ్మాస్టర్‌గారు వింతగా చూసిన చూపు నాకిప్పటికి గుర్తుంది. ఆ చూపులో "ఆ త్రాగుబోతు వెధవతో నీకిదేమిటయ్యా చెడు సావాసం! నీవు కూడ అత్యల్ప వ్యక్తిత్వం గలవాడివేనా, ఛీ!" అని తిరస్కార భావం. కాని ఎవరి తిరస్కార చూపులు గాని, విమర్శలు గాని నన్ను పోచాలు మాస్టారిపై నాకు కలిగిన సద్భావం నుండి దూరం చేయలేకపోయాయి.

మేము వెళ్ళేసరికి వీధివారంతా గుమిగూడి నుంచొని సానుభూతి వచనాలు పల్కుతున్నారేగాని జరుపవలసిన కార్యక్రమం గురించి ఎవరూ ముందుకు రావడంలేదు. పోచాలు మాస్టారు గుంపును చీల్చుకొని వెళ్ళి, అయ్యరు భార్యను ఆత్మబంధువులా ఓదార్చి, శవాన్ని మోయడానికి తన మద్యపాన స్నేహితులిద్దరిని పిలిపించి (పోచాలుగారి ఆ స్నేహితు లిద్దరు నిరక్షరాస్యులు, ఆ వూరి సభ్యజనం దృష్టిలో కానీ విలువచేయని జులాయి వెధవలు, త్రాగుబోతులు, సభ్యసంఘ బహిష్కృతులు) ఆయత్తపరచి, నన్ను కేకేసి—

"సారూ! చచ్చి మీ కడుపున పుడత-మీరేమనుకోవద్దు. మీరు కూడ ఓ భుజం అందిస్తే 'అయ్యరు'ను ఇక్కణ్నుంచి దాటించేద్దాం. ఇవి చేతులు కావు" అంటూ నా రెండు చేతులూ పట్టుకున్నాడు.

పోచాలు, అతని పానమిత్రు లిద్దరు, నేనూ మొత్తం నలుగురం కలిసి అయ్యరును ఊరు దాటించి దహన సంస్కారాలు జరిపించాము. శవం అంటేనే భయపడే నా చేత నిస్సంకోచంగా, నిర్భయంగా ఒక అనాధ శవాన్ని మోయించి, నాలోని నిజమైన దివ్యమానవుణ్ని మేల్కొల్పి, నాపై నాకే గర్వాన్ని కలిగించిన పోచాలుగారి వ్యక్తిత్వాన్ని ఎప్పటికీ మరిచిపోలేను.

అయ్యరు దహనక్రియ జరిగిన తర్వాత చెరువులో స్నానం చేస్తుండగా పోచాలుగారు అన్న మాటలు నా కిప్పటికీ జ్ఞాపకం—కాని ఆ మాటలకు విలువిచ్చి అంగీకరించే పెద్దవాళ్ళెవ్వరు?

ఆ మాటలివి—"సారూ! అమీరుగాని, గరీబుగాని ఊరోడుగాని, పొరుగూరోడుగాని, ఏ మతపోడుగాని మనిషి చచ్చిపోంగనే, దహనమో, ఖననమో ఏదో ఒకటి వెంటనే చచ్చిపోయినోని కుటుంబానికి పైస ఖర్చులేకుండ ఊర్లో అయితే పంచాయతీవాళ్ళు, టౌన్లో ఐతే మున్సిపాలిటీవోళ్ళు తమ బడ్జెట్‌లోంచి ఖర్చుపెట్టి సింపుల్‌గ జరిపిస్తే, గరీబోనికి, పరదేశపోనికి ఏ బాధ వుండదు. అయ్యో! నేను చస్తే నా పీనుగు నెవ్వడు మోసుకెల్తాడు? ఎలా అంత్యక్రియలు జరుపుతారు? దిక్కులేని చావు చావవల్సి వస్తుందే అని విచారంలేక ఆ చచ్చేదేదో దిగులులేక చస్తడు. వాని భార్యా పిల్లలక్కూడ గిటువంటి నరకయాత నుండదు. ఏమంటరు? కాని అన్ని హంగులు అర్థబలం అంగ బలం ఉన్నోని ఏలుబడిల వున్న మన దేశంల ఈ పని జరిగేదే నంటర? ప్చ్"—

ఎంత లోతుగా ఆలోచించి అన్న మాటలవి. కాని అర్థం చేసుకొనే దెవరు?

* * *

అయ్యరు భార్య అందగత్తె. పాతికేళ్ళ స్త్రీ. మూడేళ్ళ కొడుకామెకు. భర్త పోగానే ఒంటరిదయిపోయి 'కేరళ' ప్రయాణం కట్టింది. అక్కడే కూలీ నాలీ చేసుకొని పొట్టపోసుకుంటానని. పోచాలు మాస్టారు ధైర్యం చెప్పి ఆమె అభిప్రాయాన్ని మాన్పించి, ఆమెకు అండగా నిల్చి, తీరిక సమయాన్నంతటినీ ఆమె హోటల్ నిర్వహణకు పూర్తిగా వినియోగిస్తూ హోటల్ యధాప్రకారం నడిచేలా చేశాడు.

ఇంతటి ఉన్నత వ్యక్తిత్వం వున్న పోచాలుగారు ఆ వూరి జనుల, మరియు తోటి అధ్యాపకుల దృష్టిలో నీతి బాహ్యుడుగా లెక్కింపబడడానికి కారణం అతడు అందరిలా సంస్కారపు ముసుగును ప్రదర్శించక, తనలోని సహజ బలహీనతలను బాహాటంగా ప్రదర్శించడానికి సంకోచించకపోవడమే.



జనం అతనిలో వేలెత్తి చూపే అవగుణాలు రెండు. ఒకటి నిత్యం గోప్యం లేకుండ కల్లు త్రాగుతాడు. రెండు—తనకంటే యిరవయి సంవత్సరాలు అధిక వయస్కురాలయిన నలభయి ఐదేళ్ళ చంద్రమ్మతో వ్యభిచరిస్తాడు. (పైగా ఎవరయినా అడిగితే నిర్భయంగా నిజం ఒప్పుకుంటాడు) కాని నా దృష్టిలో అవి రెండు అవగుణాలు అన్పించలేదు. అంతకంటె ఘోరమైన దుర్వ్యసనాలకు, చీకటి తప్పులకు అలవాటుపడినవారెందరో సంఘంలో నీరాజనాలందుకుంటున్నారు మహాత్ములు, ఆదర్శపురుషులు అని. మరి పోచాలు మాస్టారు అపఖ్యాతిపాలు కావడాని క్కారణం, అతనిలోని నిర్భీకత, నిర్మొహమాటకారితనం - నాగరికులం సభ్య ప్రపంచమానవులం అని స్వయమ్మన్యులయిన వారు, తోటివాని నిర్భీకతను, నిర్మొహమాటకారితనాన్ని భరించలేరుకదా! అందుకే అతనిపై ఈ దుష్ప్రచారం అని నేననుకున్నాను. అయితే పోచాలు మాష్టారు కల్లు పాకలో అలగా జనం మధ్య కూర్చుని కల్లు త్రాగడం అలగా జనం కాని వారిచే దూషించతగిన విషయం కాదు అని నేను మాత్రం ఎలా అనగలను? ఆ విషయమే అతన్ని కదిలించాను.

"మాష్టారూ! మనం చదువుకున్నవాళ్ళం! పిల్లలకు జ్ఞానబోధచేసే మనకు ఇది తగదు" అన్నాను మెల్లిగా.

"తాగుడు తగందా? తగింది ఒక్క పంతుళ్ళకేనా లేక దేశమందరికా?" అన్నాడు.

"అబ్బబ్బ! దేశం గొడవ మనకెందుకండీ? మనం టీచర్స్ం గదా! కాస్త సభ్యతగా వుండాలి కదా!"

ఎడం చేత కుడి మీసం మెలేస్తూ, తలతిప్పకుండా నా వంక వంకరగా చూస్తూ, "సారూ! గీ సభ్యత అనే మాట ఇంకెవరన్నా అంటే నాలుగు దులిపి నోర్మూయించేటోణ్ని. కాని మీతో చర్చిస్తాను. మీరడుగుండ్రి చెప్తాను "పంతుళ్ళు సభ్యతగ వుండాలె" అని గద మీ ప్రశ్న. అయితే నాకో అనుమానం. సభ్యత అంటే ఏంది సారూ?"

ఆ ప్రశ్నకు సరిపడే సరియైన జవాబు నా దగ్గర సిద్ధంగా లేదు. అయినా వివరించడానికి ప్రయత్నించాను. "సభ్యతంటే చదువూ సంస్కారం వున్న మనబోటివాళ్ళు నాగరికంగా వాక్శుద్ధి, అంతశ్శుద్ధి, కర్మశుద్ధి కలిగి ఇతరులచేత చెడ్డవాడని వేలెత్తి చూపించుకోకుండా, సాధ్యమయినంతవరకు ఇతరులకు ఆదర్శంగా వుండడము."

"సారూ! బాగా చెప్పిండ్రు! ఆదర్శం గురించి మనల్ని పాలించే నాయకుల దగ్గర చాల నేర్చుకుంటున్నాం. దాని గురించి చెప్పనవసరంలేదు. ఇకపోతే 'ఆ శుద్ధి ఈ శుద్ధి' అన్నారే మీరు, దానిలో నా దగ్గర లేని శుద్ధి ఏదో చెబితే సరి చేసుకుంట. చెప్పండి!"—అతని ప్రశ్న.

సరియయిన జవాబివ్వడానికి దిక్కు తోచక తటపటాయిస్తున్న నన్ను చూచి అన్నాడు—"సారూ! అగో! గదీ సభ్యతంటె"—

"ఏది?" అర్థంగాక అతని ముఖంలోకి చూశాను.

"ఏదా? మీది—మీది సారూ సభ్యత! ఓరీ పోచాలూ! పబ్లిక్‌గా తాగే సన్నాసీ! నీవు పంతులుద్యోగానికి తగవురా?" అని మీ మనసులో గొడవ పెడుతున్న మాటల్ని పెదవి దాటి రానియ్యలేకపోతున్నారు చూడు, గదీ సభ్యతంటె. అవునా సారూ?" అంటూ పకపకా నవ్వుతూంటే అతని కళ్ళల్లోకి చూడలేక తల తిప్పుకున్నాను.

తర్వాత తనే అన్నాడు—"పెద్ద పెద్దోళ్ళకే పెద్ద పెద్ద బలహీనత లుండంగలేనిది, ఏదో గింతింత చదివి పంతుల్నయిన నాకున్న గీచిన్న బలహీనతను తప్పు పడితె ఎట్ల సారూ? క్లబ్బుల్లో కేబరే చూచుకుంట తాగుతు, వ్యభిచారం చేస్తూ వెయ్యిలకు వెయ్యిలు లక్షలకు లక్షలు నాశనం చేస్తున్న పెద్దోళ్ళు గొప్పోళ్లుగ చలామణీ అవుకుంట ఆదర్శపురుషులు అయితరెట్ల? కల్లు పాకల కూచుండి రూపాయి కల్లు మాత్రం తాగుతున్నందుకు నేను తప్పుడు ముండకొడుకు నెట్లయిత? అద్దాల మేడల విస్కీ తాగినోడు గొప్పోడున్న కల్లుపాకల కల్లు తాగినోడు తాగుబోతా? మరి సర్కారు

కల్లు పాకలెందుకు పెట్టుకోనిచ్చినట్లు చెప్పండ్రి?

"ఇగపోతే మన్దగర చదువుకొనే పిల్లలే మనుకుంటారు? అనిగద మీ అనుమానం!"

"కల్లు తాగడానికే వుంది" అని పిల్లల క్కాడ ఎరికే. అయితే కల్లు తాగడం ఒక దుర్వ్యసనం. బీడీ సిగరెట్లు తాగడం వంటి వ్యసనంకంటె కూడ కల్లు తాగడం హానికరమైన వ్యసనం" అని వాళ్ళకు చెప్పితె ఏ గొడవ లేదు. అలా తాగడం మనిషిలోని బలహీనత. దానికి మీరు గురి కావద్దని చెపితె చాలు. అంతేగాని కల్లు సారా తాగేటోళ్ళు చెడ్డవాళ్ళు. పంతుళ్ళు మాత్రం అస్సలె తాగొద్దు. అస్లెవ్వడన్న తాగే పంతులుంటె వాడు పాపాత్ముడు, రాక్షసుడు, నీతి నియమంలేని కుక్కవంటివాడు అని చెప్పటం తప్పు. అట్ల చెప్పే తోటి పంతుళ్ళు, పెద్దలున్నారు చూడుండ్రి—అగో గాళ్ళు—గా నా కొడుకులు చిన్నపిల్లల మనసులను మలినం చేసేటోళ్ళు-కాని నాలాంటోట్లుగాడు. తెల్సిందా సారూ?" అంటూ లెక్చర్ దంచేశాడు పోచాలు మాష్టారు—

చంద్రమ్మ యింట్లో ఓ గదిలో పోచాలుగారి నివాసం. అతన్తో నేను. చంద్రమ్మకు పెళ్ళయింది. భర్తను విడిచి ప్రియునితో లేచి వచ్చి 'లింగాల'లో కాపురం పెట్టింది. పిల్లలు లేరు. ఆమె చరిత్ర తెలిసిన గ్రామం ఆమెను చులకనగా చూస్తుంది. లేపుకొచ్చిన ప్రియుడు ఆ వూరిలో చంద్రమ్మతో కాపురం పెట్టి, చంద్రమ్మతో సుఖించి ఆమెకు చనిపోతూ ప్రతిఫలంగా మిగిల్చి పెట్టిన ఆస్తి ఒక చిన్న పెంకుటిల్లు, ఎకరం పొలం. పొలంలో వచ్చే గింజలతోనే చంద్రమ్మ సంవత్సరమంతా వెళ్ళదీసుకోవాలి. చంద్రమ్మ వయస్సు నలభై అయిదు సంవత్సరాలు. కాని పాతికేళ్ళ పోచాలుగారితో ప్రస్తుతం యింకా పూర్తిగా చావని కోరికల్ని తీర్చుకుంటుంది. అంత వయసున్నా ముఖంలో ఆకర్షణ గాని, ఒంటి పటుత్వంగాని చెక్కు చెదరలేదింకా. నే నా యింట్లో చేరినరోజే అంత వయసులోను సెక్సీగా కన్పిస్తున్న చంద్రమ్మ నన్నాకర్షించి, నాలో కొర్కెను రేకెత్తింప చేసింది—

ఆ గదిలో చేరిన నాల్గో రోజు పోచాలుగారు నన్నడిగారు "సారూ! ఒంటరిగుంటున్నారు వయసులో వున్నారు. వ్యభిచారం తప్పుకాదనుకుంటె మన చంద్రమ్మను వాడుకోండ్రి. ఏమనదు. నేను చెప్పి వుంచిన. ఇగ మీ యిష్టం. మీకిష్టమయితే వెళ్ళదల్చుకుంటె మాత్రం దాని చేతుల పది రూపాయలు పెట్టుండ్రి పాపం దిక్కులేని ముండ. 'ఛ' ఇది తప్పు అని అనుకుంటున్నర-అయితే పోవద్దు, అది మిమ్ముల్ను బలవంతం చేస్తదేమో అని అనవసరంగ ఫికరు పడకండి. ఎంత చెడినా దానికి కూడ నీతి ఏడ్చి చచ్చింది-అది నా అటువంటిదె బోలాముండ."

నిర్లజ్జగా, అంత పచ్చిగా అతనడిగిన తీరుకు నాకు సిగ్గనిపించి "ఛ, ఛ ఏం మాటలండీ అవి-నేనలాంటివాణ్ని గాను" అన్నాను. అంతరంగం సంతసించి అంగీకరించినప్పటికీ నా బూటకపు సభ్యత అంతరాత్మ నోరునొక్కుతుందని నాకు తెలుస్తూనే వుంది ఒక వంక.

"పొరపాటు పడ్డాను. క్షమించుండ్రి సారూ! ఇంకెప్పుడీ విషయం మీ ముందెత్తను. ఏమనుకోకుండ్రి" అన్నాడు. తర్వాత మా మధ్య చంద్రమ్మ ప్రస్తావన ఎప్పుడూ రాలేదు. చంద్రమ్మ పోచాలు తమ రహస్య సంబంధ కార్యక్రమాలను మూడో మనిషి ఒకడున్నాడు అనే ఇంగితంతో చాలా గోప్యంగా జరుపుకునేవారు మాకెంతమాత్రం అనుమానమయినా రాకుండా. అది సభ్యత కాదా?

పోచాలు మాస్టారి దిన చర్యలలో ఒక కల్లు త్రాగుడు, చంద్రమ్మతో సంబంధం మినహా మిగతా అన్ని విషయాల్లో నేను ఎప్పుడూ అతణ్ని వెన్నంటి వుండేవాణ్ని ఎవ్వరి విమర్శలను లెక్కచేయకుండా.

అయ్యరు పోయినప్పట్నుంచి రోజూ ప్రొద్దున్నే స్నానాదులు ముగించుకుని అయ్యరు భార్య హోటలుకు వెళ్ళి, టిఫిన్ కాఫీ తీసికొని, హోటల్‌కు కావల్సిన దినవారీ ఖర్చులు వగయిరా తెప్పించడంలో, లెక్కలు చూచి పెట్టడంలో పోచాలు గారితోపాటు నేనూ





తంటాలుపడుతున్నాను. పోచాలుగారిని వెన్నంటి హోటలు వ్యవహారంలో నేను కూడ సహాయం చేయడాని క్కారణం అయ్యరు భార్య అందం మీద నాకున్న పిచ్చి వ్యామోహం. దానితర్వాతే పరోపకార పరాయణత అనే పెద్ద మాట—ఆమెపై నాకు కల్గిన వాంఛ ఎంత బలీయమవుతూ వచ్చిందంటే క్షణం తీరిక దొరికినా నన్ను ఆమె ముందుకు లాక్కెళ్ళి కూర్చోబెట్టేది. రెండు మూడుసార్లు లీజర్ పిరియడ్సులో కూడ తలనొప్పి అన్చెప్పి పర్మిషన్ పడేసి ఆమె హోటలుకు వెళ్ళి టీ త్రాగుతూ కూర్చున్నాను ఆమెతో కబుర్లాడుతూ. ఆమెను కదిలించి కవ్వించి, ప్రేమ రగిలించి పొందగల లౌక్యం నాలో లేదు. కాని యీ పరకీయా వ్యామోహాన్ని జయించడం నాకు కష్టమయిపోయింది. ఉండబట్టలేక సందర్భం చూచి రడిగాను పోచాలుగారిని— "అయ్యరు భార్య కారెక్టర్ ఎలాంటిది" అని.

"కారెక్టరా? అంటే శీలం గురించేనా మీ అడుగుతుంది? చాల మంచిది. గుట్టుగ కాపురం చేసుకునే సంసార స్త్రీ, నిప్పులాంటిది" అని జవాబిచ్చాడు.

ఆ జవాబు నాకు సంతృప్తినీయకపోవడాని క్కారణం, ఆమెను గురించి నేను విన్నదానికి పోచాలు చెబుతున్నదానికి పొసగకపోవడమే. మా కోటీచరయిన హిందీ మాస్టా రొకసారి బస్సులో వస్తూ ఈమె కూర్చున్న వెనుకసీట్లో కూర్చొని, సీటు క్రిందుగా కాలు ముందుకు పోనిచ్చి, కాలుతో రాయబారం నడిపితే ఒక్కసారి వెనక్కి తిరిగి చూసి నవ్వి తన కాలుతో తన కిష్టమేనని తెలిపిందట తన కాలును తొక్కించుకుంటూ, తొక్కుతూ. ఆ రెస్పాన్సును అసరా చేసికొని సీటు పైనుండి చేయి పోనిచ్చి, చెంపలు జుట్టు వ్రేళ్ళతో సవరిస్తూ వుంటే విసుక్కుంటూ చేతికందకుండా బాగా ముందుకు జరిగి కూర్చుందట జనం పసిగడుతున్నారేమో అనే భయంతో. ఈ విషయాన్ని లీజర్ పీరియిడ్‌లో అక్కడున్న టీచర్స్‌తో బహు చక్కగా వర్ణించి చెబుతూంటే లొట్టలు వేసికొంటూ వింటూ కూర్చున్నవాళ్ళల్లో నేనొకణ్ని. మొగుడు లేని సమయం చూచి కదిలించకపోయారా అని లెక్కల మాస్టారడిగితే నా కంత ఇంటరెస్టు ఏడ్చి చావలేదు లెండి ఆ కేరళ దానిపై" అంటూ ముగించాడు. అప్పటి నుండి ఆమె నడవడికను కనిపెడుతూనే వున్నాను. చీప్ మనిషిలా కన్పించలేదు కనీసం చూపుల్లోనయినా. అయినా సందేహ నివృత్తి కయి పోచాలుగారిని అడిగితే 'నిప్పులాంటి అడది' అని సర్టిఫై చేశాడు.

ఇహ లాభం లేదనుకొని హిందీమాస్టారు వర్ణించి చెప్పిన విషయాన్ని వివరించి అలాంటి స్త్రీని నిప్పులాంటిదని బలపరుస్తున్నా రేమిటీ? అవకాశం లేకకాని చిక్కితే హిందీ మాస్టారుతో వెళ్ళడానికి ఎలాంటి సంకోచం లేని స్త్రీ అనుకోవచ్చుగదా! అన్నాను.

నా మాటలకు పొట్ట చెక్కలయ్యేలా విరగబడి నవ్వాడు పోచాలు మాష్టారు. నవ్వి నవ్వి "సారూ! ఎం. ఎ. ఫస్టు క్లాసొచ్చినా మీకు లెక్చరర్ వుద్యోగం ఎందుకు రాలేదో నాకిప్పుడర్థమయింది. గామాత్రం లౌక్యం తెల్వకపోతే ఎట్లసారూ? గా హిందీమాష్టారు మాత్రం గింత సింపుల్ విషయాన్ని తనెట్ల వర్ణించి చెప్పిండు ఆడంగినాయాలు! మీరెట్ల దీన్ని పెద్ద తప్పుగ అర్థం చేసుకున్నారు? వాడు చెప్పింది అక్షరాల నిజమే కావచ్చు. ఇద్దరు ఒకళ్ళ కాలొకలు తాకించుకుంట కొద్దిగ గా గడియ సేపు ఆనందం వీడూ అదీ పొందితే పొందవచ్చు. అది తప్పెట్లయితది? ఈనికి లేని తప్పు దానికే వచ్చిందా? గంతమాత్రాన అది వ్యభిచారం చేసే ఆడది అయిపోతదా? బుర్ర లేనివాడు గంత సింపుల్ విషయాన్ని పది మందిల గొప్పగ భావించి చెప్పుకుంటె చెప్పుకున్నాడు గావచ్చు అంత మాత్రాన మీరెట్ల గింత చెడ్డ అభిప్రాయానికి రాగల్గిండ్రు ఆమె మీద? బస్సుల్ల, రైళ్ళల్ల, సినేమాల్ల ఎంతమంది ఆడ మగ కాలూ, చెయ్యి ఒళ్ళు రాసుకుంట కూచుంటలేదు! మీకు తెలిసినోళ్ళను అంత మడిగట్టుకొని "నన్ను ముట్టుకోకు నామాల కాకి" అనే విధంగ వుండే

టోళ్ళను ఒక్కల్ను చూపించుంత్రి-నిజంగ అటువంటోళ్ళెవరన్న వున్నరంటే వాళ్ళు మానసికంగనో, శారీరకంగనో ఏదో రుగ్మత గలవాళ్ళయి వుండాలె. అంతేః మామూలు ఆరోగ్యంతో యవ్వనంలో వున్న మనుషులంత గట్లనే గా అయ్యరు భార్య తీరు హిందీ మాస్టరు తీరే వుంటరు. గాయింత గూడ సరదా లేని మనుషులు జీవమున్న శవాలు సారూః అయ్యరు భార్య శవంగాదు. మనిషి. జీవం, యవ్వనమున్న మనిషి. తెల్సిందాః అయినా మన మగగాడ్డుల దగ్గరున్న దుర్గుణమే గిది— ఒక్క మన పెండ్లాం తప్ప లోకంల మిగిలిన ఆడోళ్ళంత శీలం లేనివాళ్ళే, వాళ్ళంత పీతిగ బతికేటోల్లయినసరె, ఇగోః గిటువంటి ఒక్క చిన్న సంఘటన దొరికితే చాలు, "అబ్బోః అది మొగుడు చాటున ఎంతకయిన సిద్ధపడే ఆడదే" అని పర స్త్రీ గురించి దుష్ప్రచారం చేస్తరు. కాని తన పెండ్లాం కూడ ఆడదే, అందగత్తే, వయసు పొంగులో వున్నదే" ఆమె కూడ ఇటువంటి చిన్న చిన్న తియ్యని అనుభవాల్ని అవకాశం చిక్కినప్పుడు అందుబాటులో వున్న వాణ్ని కళ్ళతో తనివితీరా చూసో మరీ దగ్గరగా వుంటే పరాకును నటిస్తూ కాలో, చెయ్యో, క్షణ కాలం తాకించి నూతనానుభూతిని ఆనందాన్ని పొంది వుండదాః అని కలలోనయినా తలచు కొనడానికి భయడే పిరికి నన్నానులు" అంటూ ఏకబిగిని లెక్చరిచ్చాడు.

సంసార స్త్రీలు అనగా నా దృష్టిలో పతి వ్రతలు కూడా అలాంటి అనుభవాలు కాక తాళీయంగా సంభవించినప్పుడు మైమరచి, ఆ అనుభవాన్ని తీయని చిన్న అనుభవంగా తలంచి ఆనందం అనుభవిస్తారనే మాట నాకు నచ్చలేదు. అందుకే ఖండించాను అతని అభి ప్రాయాన్ని సున్నితంగా.

"సారూః ఇది సొంత పెళ్ళాం గురించిన చేదు నిజం ఎవనికి వానికేః ఈ నిజాన్ని అంగీక రించడం మన మగతనానికే తలవంపుకదాః" అన్నాడు.

ఇహ అతనితో వాదించడం కష్టమై పోయింది. సంభాషణను ముగించే వుద్దేశంతో అన్నాను చివరి ముక్కగా— "ఇంతకూ బస్సులో అయ్యరు భార్య ప్రవర్తనలో తప్పు లేదంటారు—అవునాః" అని.

"మీ దృష్టిలో తప్పు నా దృష్టిలో మనిషి యొక్క అతి సహజమైన నీటి బుడగవంటి చిన్న బలహీనత అది. అంతేః ఆ బలహీనత మోతాదెక్కువయినవారు, ఏకాంతం, అవకాశం లభించితే వ్యభిచరింతరు. అయినా సారూః ఆడదాని శీలం గురించి చర్చించుకుంటూ, ఆడోళ్ళందర్ని అనుమానించుకుంటూ వుండే టోడు మానసిక రుగ్మత గలవోడన్నమాటః అటువంటోనికి ఎన్నడన్న సొంత పెండ్లాం మీద చీమ కాలంత అనుమానం వస్తేచాలు జుట్టు పీక్కుని, తల బాదుకుని పిచ్చెత్తిపోతడు. కనుక మనం గురివింద పగడమును విమర్శించే అటువంటి పద్ధతిని మానుకొంటె మంచిది. చాతనయితె ఇతర్ల చేత మాన్పించితే ఇంకా మంచిది. "మనం శీలంగ వుంటె చాలు సారుః లోకమంత శీలంగ వుంటది" చివరొక్క చక్కని హితవాక్యంతో అతని వుపదేశాన్ని ముగిస్తూ నా నోరు మూయించాడు.

ర ర ర

తర్వాత వారం తిరక్కుండా జరిగిన విషయం—

పోచాలు మాష్టారు మూడేళ్ళ కొడుకున్న, అందమయిన అయ్యరు భార్యకు, తన పాన మిత్రు లిద్దరు, నేను, ఇంకో అయిదారుగురు పెద్దల సమక్షంలో క్రొత్తచీర, రవిక పెట్టి కట్టించి నుదుట కుంకుమ పెట్టి "ఈ రోజునుండి ఈమెను నేను నా భార్యగా స్వీకరిస్తున్నాను" అని చెప్పాడు.

అతని నిర్భీకత, విశాల దృష్టికి నేను మది లోనే జోహార్లర్పిస్తూ "చంద్రమ్మను వదిలి పెట్టినట్లేనాః" అని రహస్యంగా అడిగాను.

అతని మాటలు ఇప్పటికీ నాచెవుల్లో గింగురు మంటూనే వున్నాయి. ఆ మాటలివిః "సారూః ఈ రోజునుంచి చంద్రమ్మ నాకు తల్లి, నా భార్యకు అత్త, నా కొడుక్కు నాయినమ్మ— కనుక మాతోనే మా దగ్గర్నే వుంటది." ▣



## ఆకాశాన్ని సరిజేస్తున్నాను

ఎంత బాగుందనుకున్నావు జీవితం ఓహ్
నిరంతరానందమయంగా ఉంది ఆనందానికి
కొత్తకొత్త అర్థాలే కల్పించేస్తూ
తిరిగేస్తూ గుర్తుచేసుకుంటూ నేనొక
కలల వ్యాపారినై పోయాను ఇరు సంధ్యల
ఇరుసు పూడ్చి దివారాత్ర రథం మన
అంతరంగం దడదడమని బండలదారిలా
ప్రతిధ్వనిస్తూ రథం దూసుకుపోతుండగా ఏమీ
పట్టనట్టే ఈ గట్టున సమ్రాట్టులా
ఒత్తిగిలి ఓరగంట రసాన్ని స్పందననూ కలబోసి
వడబోసి నవ్వుకుంటున్నాను ఈ రాళ్ళు
పువ్వులుగా పగులుతున్నాయి నేను
శిరః కంపనతో అనుమతిస్తున్నాను గాలి సన్నాయికీ
జాజికీ మధుపాయికీ నది అవతలి గట్టునుంచి
లీలగా సితారువాద్యం అలల కలకలలపై మిశ్రచాపానికి
కట్టుబడి తేటగా పొర్లివస్తోంది వహావాహ్ మారోసారి
నేను ఆకాశాన్ని సరిజేస్తున్నాను
మారు శబ్దాల్ని పెనవేసి ఒక
నక్షత్రాన్ని సృష్టిస్తున్నాను...

—కెవస్వీ